| | | |
|---|---|---|
| | **Andhra Christian College, Guntur**<br>Affiliated to Acharya Nagarjuna University<br>Sambasivapet main road, Guntur -522001, A. P.<br>E mail: accollegeguntur@ymail.com website:www.accollegeguntur.com | Criterion: III<br>Metric: 3.3.2 |



## *3.3.2. Number of books and chapters in edited volumes books published and papers published in national/ international conference proceedings per teacher during last five years*

# 2018 – 19 to 2022 - 23

## 3.3.2. Number of books and chapters in edited volumes books published and papers published in national/ international conference proceedings per teacher during last five years

| Sl. No. | Name of the teacher | Title of the book/chapters published | Title of the paper | Name of the conference | ISBN number of the proceeding |
|---|---|---|---|---|---|
| 1 | Dr. K. Joseph | Haasya Chandrika - Aadhunika Saahityamlo Haasya Praadhaanyata | Haasyam - Sri Sri Katha | | 978-93-5768-777-5 |
| 2 | Mrs. G. Nirmala Kumari | B. Sc., Botany -Semester- III Text Book | Unit - IV - Anatomy and Embryology of Angiosperms, Plant Ecology and Biodiversity | APSCHE TEXT BOOK | APSCHE TEXT BOOK |
| 3 | Dr. V. Ezra Vijaya Sekhar | B. Sc., Botany -Semester- III Text Book | Unit - III - Plant Ecology Basics of Ecology | APSCHE TEXT BOOK | APSCHE TEXT BOOK |
| 4 | Dr. N. J. Solomon Babu | B. Sc., Chemistry -Semester- III Text Book | Unit - I - Organic Chemistry | APSCHE TEXT BOOK | APSCHE TEXT BOOK |
| 5 | Dr. M. Kusuma Kumari | B. Sc., Chemistry -Semester- III Text Book | Unit - II - Organic Chemistry | APSCHE TEXT BOOK | APSCHE TEXT BOOK |
| 6 | Dr. K. Moses | B. Sc., Mathematics - Semester- III Text Book | Unit - IV - Group Theory | APSCHE TEXT BOOK | APSCHE TEXT BOOK |
| 7 | Dr. B. Vijaya Kumar | B. Sc., Mathematics - Semester- III Text Book | Unit - III - Group Theory | APSCHE TEXT BOOK | APSCHE TEXT BOOK |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 8 | Dr. B. D. J. Satya Latha | B. Sc., Zoology - Semester- IV Text Book | Unit - V - Embryology | APSCHE TEXT BOOK | APSCHE TEXT BOOK |
| 9 | Dr. K. Joseph | The Influence of Indian Culture and Literature in Univrsal Human Well Being | Adhunika Samajamlo Kutumba Vyavastha - Teerutennulu | | 978-93-94779-66-2 |
| 10 | K. Joseph | Proceedings of the International Confernce on Ipmact of Languages, Literature and Education on Intellectual Property Rights- - 2020 | Yaatrikulu - Andhrula Prastaavana | International Conference on Impact of Languages, Literature and Education on Intellectual Property Rights - 2020 | 978-81-944859-5-7 |
| 11 | K. Joseph | Telugu Prakaasika - Gurajada samagra saahitya vyaasa sankalanam | Gurajadavaari Puttadibomma | | 978-93-87540-23-1 |
| 12 | K. Joseph | Jaatiya sadassu Pratyeka sanchika - Bahujana Abhyudaya Dalita Saahityam: Aadhunika Drukpadam | Dalita Saahityamlo - Padya kavitvam - Kula nirmoolana | Jaateeya Sadassu | |

ANDHRA CHRISTIAN COLLEGE GUNTUR (Day, Evening & P.G)

PRINCIPAL
ANDHRA CHRISTIAN COLLEGE
(Day, Evening & P.G)
GUNTUR

డా॥ లకిరెడ్డి హనిమిరెడ్డి

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మైలవరం,

(కృష్ణా యూనివర్శిటి మచిలీపట్నం వారి అనుబంధ కళాశాల)

ఎన్.టి.ఆర్. జిల్లా.

# హాస్య చంద్రిక

“ఆధునిక సాహిత్యంలో హాస్య ప్రాధాన్యత”



ISBN : 978-93-5788-777-5

డా॥ లకిరెడ్డి హనిమిరెడ్డి
ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మైలవరం, ఎన్.టి.ఆర్. జిల్లా.

# హాస్య చంద్రిక

## ఆధునిక సాహిత్యంలో హాస్య ప్రాధాన్యత

జాతీయ సదస్సు

తేది : 24-04-2023

గౌరవ సంపాదకులు

**డా॥ ఇళ్ల రవి**

ప్రిన్సిపల్ & అధ్యక్షులు

సంపాదకులు

**డా॥ మెండా దేవానంద్ కుమార్**

తెలుగు  శాఖాధ్యక్షులు

ISBN : 978-93-5768-777-5

# విషయ సూచిక


సుతో ఒక మాట

ప్రముఖుల సందేశాలు

1. శ్రీమతి నందమూరి లక్ష్మీపార్వతి గారు
2. ఆచార్య ఇళ్ల రవి గారు

హాస్య చంద్రిక ..........................................................

| | | | |
|---|---|---|---|
| 1. | కన్యాశుల్కంలో మధురవాణి హాస్య చతురత | - డా॥ ఇళ్ల రవి | 9-12 |
| 2. | సాంఘిక దురాచారాలను వెక్కిరించిన హాస్య సంజీవిని | - డా॥ మెండా దేవానంద్ కుమార్ | 13-16 |
| 3. | పేరడీ కవితల్లో హాస్యం | - డా॥ వై శ్రీలత | 17-20 |
| 4. | గార్దభాండం నాటిక - కొన్ని విశేషాలు | - డా॥ కానుకొల్లు బాలకృష్ణ | 21-25 |
| 5. | తెలుగు హాస్యము - వివిధ రీతులు | - డా॥ కె. సురేష్ కుమార్ | 26-30 |
| 6. | తెలుగులో హాస్య పత్రికలు - నిన్న నేడు రేపు | - డా॥ కప్పగంతు రామకృష్ణ | 31-36 |
| 7. | గౌరన - హరిశ్చంద్రోపాఖ్యానం - హాస్యరస పోషణం | - డా॥ చుక్కా యశోద | 37-41 |
| 8. | బలిజేపల్లి వారి సత్యహరిశ్చంద్రీయములో హాస్య సన్నివేశాలు | - డా॥ శామనపూడి వెంకటేశ్వరరావు | 42-47 |
| 9. | చిలకమర్తి ప్రహసనాలు - హాస్యం | - డా॥ ఆర్. శ్రీనివాసరావు | 48-53 |
| 10. | తెలుగు నాటకంలో హాస్యం | - డా॥ ఎన్. అనిత మార్గరేట్ | 54-57 |
| 11. | నవ్వాలను కొంటె కథలు - హాస్య పరిశీలన | - శ్రీ ఎన్. శ్రీకాంత్ | 58-62 |
| 12. | కన్యాశుల్కంలో హాస్య సన్నివేశాలు | - శ్రీ పేర్లి దాసు | 63-69 |
| 13. | శ్యామ సుందరీయం - హాస్య చతురత | - శ్రీ శివయ్య నాయక్ ఎస్. | 70-72 |
| 14. | మునిమాణిక్యం గారి ఉపాధ్యాయ ఉవాచలో హాస్యం | - శ్రీమతి షేక్ షానాజ్ బేగం | 73-78 |
| 15. | ఆధునిక సాహిత్యంలో - హాస్యావలోకనం | - డా॥ ఎస్. సత్యనారాయణ | 79-82 |
| 16. | గురజాడ కన్యాశుల్కం పాత్రలు - హాస్యం | - డా॥ జూరెడ్డి నిర్మల | 83-85 |
| 17. | బుద్ధవరపు కామేశ్వరరావు గారి హాస్య కథలు - అనుశీలన | - శ్రీమతి రేచర్ల శ్రీలక్ష్మి | 86-89 |
| 18. | ప్రహసనములు - హాస్యం | - డా॥ గూడూరి గ్లోరియానెట్ | 90-94 |
| 19. | కట్టమంచి వారి పీఠికల్లో హాస్యం | - డా॥ డి.కె. ప్రభాకర్ | 95-97 |
| 20. | సింక, ఎరికా, నవలికలో యాత్ర చరిత్ర | - డా॥ డి. సత్యలత | 98-101 |
| 21. | హాస్య ప్రసంగాలు - దర్భా బాబురావు | - డా॥ చదలవాడ విజయకుమార్ | 102-105 |
| 22. | హాస్యం శ్రీశ్రీ కథ | - డా॥ కనపాల జోసఫ్ | 106-109 |
| 23. | ముని మాణిక్యం కథల్లో హాస్యం | - డా॥ ఎస్. జ్యోత్స్నారాణి | 110-114 |

ISBN: 978-93-5768-...

# ౨౨. హాస్యం - శ్రీ శ్రీ కథ

డా॥ కనపాల జోసఫ్
ఆంధ్రక్రైస్తవ కళాశాల, గుంటూరు.
సెల్ :

ఆధునిక తెలుగు సాహిత్యంలో నవీన సాహితీ ప్రస్థానానికి తెరతీసిన కవి శ్రీ రంగం శ్రీనివాసరావు. విప్ల కవిగా సాంప్రదాయ, చందోబద్ధకవిత్వాన్ని ధిక్కరించినవాడిగా, అభ్యుదయ రచయితల సంఘం స్థాపక అధ్యక్షుడిగా, సినిమా పాటల రచయితగా ప్రసిద్ధుడు. 'గురజాడ అడుగుజాడతో'' తన 18వ ఏటనే రచనా వ్యాసంగాన్ని ఆరంభించాడు. శ్రీశ్రీ మహాప్రస్థానం రచనతో ఆధునిక తెలుగు సాహిత్యంలో సుస్థిరమైన స్థానాన్ని ఏర్పరచుకున్నాడు. ఆ తరువాత సినిమా రచయితగా, పాటల రచయితగా, సినీ నిర్మాతగా, నవరసాలను పోషించాడు శ్రీశ్రీ. కథా రచయితగా చాలా మందికి తెలియకపోవచ్చు. 1976 ఆగష్టు నుంచి 1977 మే వరకు అప్పటి ఆంధ్రజ్యోతి మాస పత్రికలో రాశారు. నవరసాలను దృష్టిలో పెట్టుకొని రాసిన కథల్లో సదస్సు లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకొని 'హాస్యరసం' కథను ప్రస్తావిస్తాను.

సమకాలీన సాహిత్యంలో ఆసక్తిదాయకమైన అంశం హాస్యం. హాస్యం అన్ని రకాల పాఠకుల్ని ప్రభావితం చేయగల గొప్ప ప్రక్రియ. హాస్యం ద్వారా సాంఘిక, సాంస్కృతిక జీవితాన్ని అర్థంచేసుకోవడానికి, విశ్లేషించుకోవడానికి దోహద పడే నవీన విధానం. రసలో 'హాస్యాన్ని' ప్రవేశ పెట్టడం వల్ల సరికొత్త ఆలోచనకు, విశాల దృక్పథాన్ని అలవర్చుకోవడానికి వీలుంటుంది. 'హాస్యం' సంస్కృతంలోని నవరసాల్లో ఒక్కటైన హాస్యం ప్రధానంగా వినోదత్మకమైంది. దు:కానికి వ్యతిరేకమైంది. ఇవాళ 'హాస్యం' గొప్ప వ్యాపారత్మాకమైన 'కళగా' చెప్పుకోవచ్చు.

"Camedy is a Serious Business.

A Serious Business with only one porpose - To make people laugh" అని Chalie Chaplin" అంటాడు.

నిజానికి ఎంతటి క్లిష్టపరస్థితుల్ని సహితం మార్చగలిగే శక్తివంతమైంది హాస్యం. ఎందుకంటే మనుషుల్ని అసహ్యించుకోకుండా నవ్వించ గలిగే మహత్తర ప్రక్రియ హాస్యం. ఆధునిక కాలంలో

 ISBN : 978-93-5768-777-5

వత్తిడి లేని మనిషి అంటూ లేదు. వారి వారి స్థాయిని బట్టి ఎవరో ఒక రకంగా, ఏదో ఒక రూపంలో వత్తిడికి గురవుతూనే ఉన్నాడు. అలాంటి వారికి చక్కటి ఉపశమనం హాస్యం. నటులు సమయాన్ని, సందర్భాన్ని, వ్యక్తుల్ని, సంఘటల్ని దృష్టిలో పెట్టుకొని ఇతరుల్ని సంతోష పెట్టగలుగుతుంది. హాస్య నటులు సాధారణ విషయాన్ని సహితం ఉద్వేగభరితంగా మార్చి ఆనందపెట్టకలుగుతారు. మన ఆలోచనల్ని క్రమబద్ధీకరించ గలుగుతారు. మన ఆలోచనలకు, పరివర్తనానికి వీలుకలిగిస్తారు. హాస్యం ద్వారా అసాధారణ విషయాల్ని సహితం తృటిలో 'హాస్యం' రూపంలోకి మార్చగలుగుతారు. హాస్యనటులు, రచయితలు, అందువల్ల ఎలాంటి సన్నివేశంలోనైనా ఏ రచనలోనైనా 30% హాస్యం ఉండితీరాల్సిందిగా రచయితలు, దర్శకులు లక్ష్యం పెట్టుకుని ఉండటం అనేది తెలిసిందే. ఎంతటి సీరియస్ సన్నివేశంలో సహితం హఠాత్తుగా హాస్యసన్నివేశాన్ని ప్రవేశపెట్టడం జరుగుతూనే ఉండటం తెలిసిందే. తద్వారా మనిషి తేరుకొని సరికొత్త లోకానికి తీసుకెళుతుంది. దీనికి ప్రత్యేకమైన లక్షణం ఉండాల్సిన అవసరం లేదు. ఇది ఎవరికి వారు అలవర్చుకోగలిగింది. బ్రహ్మాండమైన కళ హాస్యం. ఇది సహజంగాను, వంశపారంపర్యంగానూ వచ్చేది. ఎవరూ దీన్ని గురించి బోధించరు. "Nobody can teach you humor writing. The secret is passed on from one generation to another, and I will not tell mine. Except to my son" అని Art Buchwald అంటాడు.

ఈ లక్షణాన్ని కలిగిన కథే శ్రీశ్రీ రచించిన కథ "అరవంలో కోడిగుడ్డు". ఈ కథను 1976లో ఆంధ్రజ్యోతి పత్రికలో అచ్చయింది.

**కథాయితివృత్తం :-**

వాడపల్లి వేంకట సుబ్రహ్మణ్య శ్రీనివాసరావుకి అన్ని సబ్జెక్ట్స్‌లో మంచి మార్కులు వస్తూ ఉంటే ఒక్క అరవంలో మాత్రం కోడుగుడ్లు పెడుతూ ఉఇంటాడు (అరవంలో గుండుసున్న). తండ్రి ఈ విషయంలో ఆందోళన చెందుతుంటాడు. పరీక్షలు జరిగిన ప్రతీసారి గుండుసున్న వస్తున్నందువలన అరవం అక్షరాలు నేర్పే ప్రయత్నం చేస్తాడు. అ, ఆ దగ్గరే ఆగిపోతాడు. చివరికి "అల్లిబిల్లి మెలికలే" అరవం సబ్జెక్ట్‌లో మార్కులు రాకపోవడానికి కారణమని గ్రహిస్తాడు.

ఆపద్ధర్మంగా హిందీ భాషను నేర్పించాలనుకుంటాడు. అందుకు అరవంలోని కొన్ని శబ్దాలను సూచించగలిగే అక్షరాలు హిందీలో లేకపోవడం వల్ల అరవం నేర్పే ప్రయత్నం ఆదిలోనే ఉండిపోతుంది

ISBN : 978-93-5768-777-3

ఎలాగైనా అరవం నేర్పించాలని మహాభారతంలోని కథను గుర్తుకుతెచ్చుకుంటాడు. "భీముడు, జరాసంధుడు, బకాసురుడు, కీచకుడు, దుశ్శాసనుడులనబడే అయిదుగురు సింహబలులుంటారు. వీరిలో ఏ ఒక్కడు ఇంకొక్కణ్ణి చంపినా, ఆ చంపినవాడి చేతిలో మిగతా వాళ్ళు చస్తారు. ఈ రహస్యం ఒక్క శ్రీకృష్ణుడికే తెలుసు. ఆ తరువాత శ్రీ కృష్ణుడు భీమునిచేత జరాసంధుణ్ణి చంపిస్తాడు"

ఈ కథ ఆధారంగా తెలుగు భాష ద్వారా "అరవం" నేర్పిస్తాడు. ఎటువంటి ప్రయత్నం లేకుండానే తెలుగు, తమిళం (అరవం) భాషల లిపి మీద పట్టుసాధిస్తాడు. దీని ఫలితంగా ఈ సారి పరీక్షలో "అరవంలో కోడిగుడ్డుకు బదులు వెరీగుడ్డు" అని ప్రశంస వస్తుంది" స్థూలంగా కథ ఇది. కథను చదువుతున్నప్పుడు సాదాసీదాగా ఉన్నా రచయిత ఏకకాలంల వినోదాన్ని విజ్ఞానాన్ని కలిగిస్తుంది.

మద్రాసు రాష్ట్రంలో చదవడం వల్ల ఆంగ్లభాష వస్తుందే గాని ఇంట్లో మాట్లాడే తెలుగు గాని, మనది గాని 'అరవం' గాని రాకపోవడం యిబ్బంది కలగించే సంగతి. పై తరగతులకు వెళ్లాలంటే అన్ని సబ్జెక్ట్స్ పాస్ కావడం తప్పనిసరి. ఇది తండ్రిని కొడుకుని యిబ్బంది పెట్టే విషయం. విడిగా 'అరవం' అనర్గళంగా మాట్లాడినా పరీక్షల్లో గుండు సున్నా రావడాన్ని తండ్రిని బాగా కలవరపుడుతుంటాడు. ఇలాంటి ఆందోళన సమయంలో శ్రీశ్రీ హాస్యాన్ని జోడిస్తూ "మావాడు అన్నింట్లోనూ మంచి, మంచి మార్కులు తెచ్చుకుంటూ ఒక్క అరవంలో మాత్రం కోడిగుడ్లు పెడుతూ ఉంటాడు. ఇవి నిజమైన కోడిగుడ్లయితే ఎంత బాగుండును. నా ఆహార సమస్య కొంత వరకయినా తీరేది కదా" అని అనుకుంటాడు.

ఏతండ్రైనా కొడుకు బాగా చదువుతుంటే సంతోష పడటం ఎంత సహజమో ఫెయిలైతే అంతే బాధకలుగుతుంది. పైగా అన్ని సబ్జెక్ట్స్‌లో మంచి మార్కులు వస్తూ ఆ ఒక్క 'అరవం'లో ఫెయిలైతే మరింతగా బాధ కలిగిస్తుంది. అలాంటి బాధా సమయంలో వీడికి వచ్చే గుండుసున్నాలు (కోడిగుడ్లు) నిజమైనవి అయితే ఆహార సమస్యైనా తీరిపోతుంది అని హాస్యాన్ని జొప్పించడం వల్ల బాధకు లేపనం పూసినట్లు అవుతుంది. తద్వారా నవ్వును పుట్టించడమే గాక మరొక మార్గానికి దారి చూపినట్లు వుంది. అనంతరం ఒకరకమైన భావానుభవం కలుగుతుంది. ఇక్కడ గుండుసున్నా కోడిగుడ్లను పోల్చడాన్ని చూచినప్పుడు వాస్తవానికి కొంత పోలిక ఉంటూనే వాస్తవం కాకుండా ఉండలేము. చివరికి కథా ముగింపులో "ఈసారి టెస్టులో మాతాత గాడికి అరవంలో కోడిగుడ్డుకు

ISBN : 978-93-5768-777-5

బదులు వేరీగుడ్డు అని ప్రశంస వచ్చింది" అని అనడంలో హాస్యాన్ని పండిస్తూనే ఫలితం కూడా తెలుస్తుంది. అంటే రెండు ఐడియాలు లేదా విషయాలు కలగాపులగంగా ఉన్నప్పటికీ వాటి మధ్య అంతరంతోపాటు సంబంధం కూడా ఉండటాన్ని గమనిస్తాం.

అందువల్ల హాస్యం వల్ల ఎంతటి క్లిష్ట పరిస్థితుల్ని సహితం మార్చగలిగే లక్షణం కలిగింది. 'హాస్యం' ని చెప్పొచ్చు. సమకాలీన సాహిత్యంలో అందరూ యిష్టపడే ఆసక్తిదాయకమైన 'హాస్య' ప్రక్రియను అంశంగా ఎన్నుకొని సదస్సును నిర్వహించిన కార్యనిర్వాహక వర్గానికి అభినందనలు.

**ఉపయుక్త గ్రంథాలు :-**

శ్రీశ్రీ అనువాద కథలు - విశాలాంధ్ర పబ్లికేషన్స్.

❁ ❁ ❁

BILINGUAL TEXT BOOK

SEM-III

Second Year B.Sc.

# BOTANY

## ANATOMY AND EMBRYOLOGY OF ANGIOSPERMS, PLANT ECOLOGY AND BIODIVERSITY




ANDHRA PRADESH STATE COUNCIL OF HIGHER EDUCATION
(A Statutory Body of the Government of A.P.)

# B.Sc.
# Second Year
# BOTANY

*(Anatomy and Embryology of Angiosperms,Plant Ecology and Biodiversity)*

## AUTHORS

**Dr. K. Manikya Kumari**
HOD, Dept of Botany
St. J0seph's College, Visakhapatnam

**Dr. K. Padma Sundari**
Lecturer, Dept of Botany
St. JOseph's College, Visakhapatnam

**Dr. V. Ezra Vijaya Sekhar,**
HOD, Department of Botany,
Andhra Christian College,Guntur

**Dr. G. Nirmala Kumari,**
Lecturer , Department of Botany,
Andhra Christian College,Guntur

**Dr. K.V.G.K Vara Prasad**
**Lecturer , Department of Botany,**
**Govt. Degree College Tuni**

## EDITOR

**DR A.AMRUTHA VALLI**
Associate Professor&Head
Department of Botany and Microbiology
Acharya Nagarjuna University
Guntur 522510,A.P India



# The Influence of Indian Culture and Literature in Universal Human Well Being

విశ్వమానవ కళ్యాణములో భారతీయ సంస్కృతి

సాహిత్యముల ప్రభావము

Edited by

Dr. G. AmruthaValli Tayaru
Sri. P. Siva Prasad

Bharti

# CONTENTS


| Sr. No. | Title of the Chapter | Page no. |
|---|---|---|
| 1. | విశ్వమానవ కళ్యాణంలో - ప్రాచీన సాహిత్యము ప్రభావము<br>పెదప్రోలు శివ ప్రసాద్, | 1-4 |
| 2. | విశ్వమానవ కళ్యాణంలో - రామయణం ప్రాముఖ్యత<br>నత్తి సుమ, | 5-6 |
| 3. | అన్నమయ్య సమ సమాజ నిర్మాణ వాగ్గేయకారుడు<br>డా. ఆర్. ఎస్. ఎస్. శైలేశ్వరి | 7-10 |
| 4. | నరోత్తముడు అర్జునుని ధార్మిక నడవడి<br>భక్తుల. బిందుప్రియ, | 11-13 |
| 5. | 21 వ శతాబ్దంలో తెలుగు చలన చిత్రంలో సంగీత వాగ్గేయకార రచనల యొక్క పాత్ర-విశ్వ వ్యాప్తీకరణ<br>డా. వి. శిరీష | 14-19 |
| 6. | ఘుటికాచలమహాత్మ్యము పాత్రలు సామాజిక ప్రయోజనం<br>డా. పి. బలరామ్ | 20-26 |
| 7. | ఇల్లాలి నడవడి ఎలా ఉండాలి? (ద్రౌపది, సత్యభామ సంవాదం)<br>గోమారపు కవిత, | 27-30 |
| 8. | **ఆధునిక సమాజంలో కుటుంబ వ్యవస్థ - తీరు తెన్నులు**<br>-డాక్టర్ కనపాల జోసఫ్ | 31-34 |
| 9. | నవ సమాజ నిర్మాణకుడు - కందుకూరి<br>డా. జి.వెంకట రావ్,సోషల్ వర్క్ శాఖాధ్యక్షులు | 35-43 |
| 10. | కర్ణుని పాత్ర ఔచిత్యం<br>గొల్ల మానస, | 45-48 |
| 11. | నలదమయంతుల కథ లోని వైజ్ఞానిక, నాగరిక, ధార్మిక, సామాజికాంశాలు - పరిశీలన<br>కాశీనాథుని నాగసాయి శ్రీ, | 49-52 |

# 8

## ఆధునిక సమాజంలో కుటుంబ వ్యవస్థ - తీరు తెన్నులు

-డాక్టర్ కనపాల జోసఫ్

భారతీయ సమాజంతో పాటు ప్రపంచంలోని అన్ని సమాజాలలోను కుటుంబ వ్యవస్థ ఉంది. ఇది ఎప్పుడు ఆరంభమైందనే విషయంలో స్పష్టత లేకున్నా, సమాజం ఆరంభమైనప్పుడు, ఆటవిక దశను దాటి గుంపుగా జీవనాన్ని సాగిస్తున్న క్రమంలో వివాహ వ్యవస్థకు అనుకూలమైన పరిస్థితులు సిద్ధించాయి. మాతృస్వామిక వ్యవస్థను బలహీన పడగా పితృస్వామిక వ్యవస్థ బలపడింది. తరువాత కుటుంబం, వివాహం సమాంతర వ్యవస్థలని అంటారు. అనాగరిక యుగంలో తప్ప మానవ చరిత్రను అవగాహన చేసుకున్న ప్రతిదశలోనూ కుటుంబ వ్యవస్థ కనిపిస్తుంది. కుటుంబ వ్యవస్థ సమాజంతో అతి చిన్న, సన్నిహిత బృందంగా కుటుంబాన్ని భావించడంగా గుర్తించడమైంది.

"బర్గెస్ లాకేల కుటుంబాన్ని నిర్వచిస్తూ " వివాహం ద్వారా, రక్తసంబంధం ద్వారా లేదా దత్తతలో ఏకమై ఒకే ఆవాసంలో భార్య,భర్త, తల్లి, తండ్రి, కుమారుడు, కూతురు, సోదరుడు లేదా సోదరిలు పరస్పర చర్యల ద్వారా లేదా పరస్పర సంభాషణలతో సమిష్టి సంస్కృతిని సృష్టించే వ్యక్తుల బృందాన్ని కుటుంబమని" అంటారు. అలాగే అమెరికా జనాభా లెక్కల బ్యూరోరో ప్రకారం "కుటుంబం అంటే రక్తసంబంధం, వివాహం లేదా దత్తత ద్వారా సంబంధం ఏర్పరచుకోవడం, ఇద్దరు అంతకంటే ఎక్కువ మంది కలిసి జీవించడమే కుటుంబంగా పేర్కొన్నారు." మొత్తంగా సమాజంలోని వివిధ సమూహాల్లో, సామాజిక వ్యవస్థల్లో కుటుంబం, వివాహం బంధుత్వం ప్రధాన పాత్రను పోషిస్తాయి. వ్యక్తిని సామాజిక, సాంస్కృతిక జీవిగా మార్చే ప్రక్రియలో కుటుంబం, వివాహం కీలక పాత్రను పోషిస్తాయి. కుటుంబ వ్యవస్థకు నిర్వచనాలతో పాటు కొన్ని నిర్ధిష్ట మైన లక్షణాలు కూడా ఉన్నాయి.

లక్షణాలు:-

అవినాభావ సంబంధమున్న భావనలు.

3) ప్రతీ కుటుంబ నిర్దిష్టమైన పద్ధతి లేదా నివాసం కలిగి ఉంటుంది. అయినప్పటికీ ఇది సార్వత్రికమైంది. ఇప్పుడీ కుటుంబ వ్యవస్థ అన్ని కాలాల్లోనూ, సమాజంలోనూ కనపడుతుంది. కానీ కుటుంబానికి ప్రతి సమాజంలో ఒక విశిష్టత, ప్రత్యేకత ఉంటాయి. అందువల్ల ప్రతి కుటుంబం వైవిధ్యమైన పేరు ద్వారా గుర్తించబడుతోంది.

4) అనుబంధం, అప్యాయత అనురాగ భావోద్వేగాం, స్నేహం, ఇచ్చిపుచ్చుకోవడం బంధాలు, బాంధవ్యాలను కాపాడుకుంటూ ఉండే వ్యవస్థను కుటుంబ వ్యవస్థని అంటారు.

**కుటుంబాలు - వర్గీకరణ**

సామాజిక శాస్త్రవేత్తలు కొన్ని ప్రాతిపదికల ఆధారంగా కుటుంబాన్ని వివిధ రకాలుగా వర్గీకరించారు. అవి యజమానిని బట్టి – పితృస్వామి కుటుంబం, రెండవది మాతృస్వామిక కుటుంబం పితృస్వామిక కుటుంబంలో కుటుంబ నిర్వహణ బాధ్యతను యజమానిగా తండ్రి వ్యవహరిస్తాడు. మాతృస్వామిక కుటుంబంలో తల్లి కుటుంబ పెద్దగా బాధ్యలను నిర్వర్తిస్తుంది. అంతే కాకుండా కుటుంబాన్ని అనువంశిక క్రమాన్ని బట్టి, నివాస ప్రాధాన్యతను బట్టి కూడా విభజన చేశారు. స్థూలంగా భార్య కుటుంబ వ్యవస్థకు మూలం. వివాహం మరియు రెండు వేరువేరు కుటుంబంలోనే ఉండే విధానం వీటి ఆధారంగానే కుటుంబ నిర్మాణం వృద్ధి జరుగుతుంది. అలాగే కుటుంబ వ్యవస్థలో బహుభర్తృత్వ కుటుంబం, బహు భార్య త్వ కుటుంబాలు కూడా ఉన్నాయి. ఈ రకమైన వ్యవస్థను అందరు అంగీకరించకపోయినా ఎదో ఒక ప్రాంతంలో కొనసాగుతూనే ఉన్నాయి. వివాహం ప్రాతిపదికన కుటుంబాలను పరిశీలిస్తే ప్రాథమిక లేదా వ్యష్టి కుటుంబాలు, సమిష్టికుటుంబాలు కూడా ఉన్నాయి. కుటుంబవ్యవస్థను ఎన్ని రకాలుగా విభజన జరిగినప్పటికీ సమాజం గుర్తించిన వ్యవస్థ ఉమ్మడి కుటుంబవ్యవస్థనే. ఈ వ్యవస్థను కొనసాగించడానికి, కొన్ని విధులను కూడా సామాజిక శాస్త్రవేత్తలు నిర్ణయించారు.

ప్రముఖ సామాజిక శాస్త్రవేత్తలు ఆగ్‌బర్న్, నిమ్‌కాఫ్‌లు కుటంబ విధులను ఆరు రకాలుగా పేర్కొన్నారు. "1. అనురాగం 2. ఆర్థికం 3. మనోల్లాసం 4. సంరక్షణ 5. మతపరమైన అంశాలు." ఈ ఆరు అంశాలను కుటుంబ పెద్ద బాధ్యతగా వ్యవహరించ గలిగితే కుటుంబ వ్యవస్థను, సంస్కృతిని ఒక తరం నుండి మరో తరానికి అందించిన వారవుతారు.

అయితే సాంప్రదాయిక కుటుంబ వ్యవస్థ యధా విధిగా కొనసాగుతోందా? మార్పులేమైనా చోటుచేసుకున్నాయా! అనే విషయాలను పరిశీలిస్తే .. సామాజిక శాస్త్రవేత్తల పరిశోధన ప్రకారం నేటి కుటుంబ వ్యవస్థలో చాలా మార్పులు చోటు చేసుకున్నాయి. ముఖ్యంగా మనదేశంలో పెరుగుతున్న జనాభా, పారిశ్రామికీకరణ, విద్యావ్యాప్తి, పట్టణీకరణ, వలసలు, వివిధ చట్టాలు, ఆర్థిక అవసరాలు పెరగడం మొదలైన కారణాల వల్ల భారతీయ ఉమ్మడి, కుటుంబ వ్యవస్థలో చాలా మార్పులొస్తున్నాయి. ఫలితంగా ఉమ్మడి కుటుంబ స్థానంలో వ్యష్టికుటుంబ వ్యవస్థ పేరుగుతోంది.

ఉమ్మడి కుటుంబంలో విధుల్ని కుటుంబ పెద్దను అనుసరించి ఒక పనిని సమిష్టిగా చేసే సాంప్రదాయం ఉండేది. వ్యష్టికుటుంబాలు ఏర్పడ్డ తరువాత వారివారి నైపుణ్యాలు, అభిరుచులకు తగ్గట్టుగా వృత్తులను, పనులను ఎంచుకుంటున్నారు. ఒకప్పుడు కుటుంబం మాత్రమే నిర్వర్తించే పనులను, విధులను ఇప్పుడు ప్రభుత్వ, ప్రవేటు సంస్థలు నిర్వహిస్తున్నాయి. కుటుంబంలో సాంఘిక, సాంస్కృతిక, సాంప్రదాయపు వేడుకలను ఉమ్మడి కుటుంబంలోని ప్రతి ఒక్కరు భాగస్వాములతోకలిసి పనిచేసుకునేవారు. చిన్నపెద్దా తేడా లేకుడా పని చెయ్యడం వల్ల ఒకరి పట్ల ఒకరికి గల ప్రేమాభిమానాలు, పలకరింపులు, బంధాలు, భాంధవ్యాలు గట్టిపడడం వల్ల వాటిని భావి తరాలు కొనసాగింగలుగుతారు. అలాగే కుటుంబంలో పిల్లలకి, పెద్దలకి రక్షణ ఉంటుంది. మొత్తంగా కుటుంబం సమిష్టి విలువలపై ఆధారపడి ఉంటుంది. న్యూక్లియర్ కుటుంబాలు వచ్చాక వృద్ధులకు, పిల్లలకు రక్షణ లేకుండా పోయింది. **వృద్ధుల్ని వృద్ధాశ్రమాలల్లోను, పిల్లల్ని 'కిడ్డి కేర్' సెంటర్‌లో వదలాల్సి వస్తోంది.** ఇప్పుడు కుటుంబాలల్లో ప్రతి వ్యక్తికి చాలా మేర స్వేచ్ఛ ఏర్పడింది. ప్రతి వ్యక్తి తనకనూలమైన జీవన శైలిని కలిగి ఉంటున్నాడు.

గతంలో కుటుంబంలోని మహిళలకు అధిక ప్రాధాన్యత ఉండేది. పురుషుడికి లోబడే తీరు ఉండేది. వలస పాలన వల్ల వచ్చిన పారిశ్రామికీకరణ ఫలితంగా స్త్రీలు కూడా పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో అవకాశాలను పొందుతున్నారు. తద్వారా స్త్రీలకు ఆర్థిక స్వావలంబన కలిగింది. మహిళా సాధికారిత వచ్చింది వారి సామాజిక ఆర్థిక స్థితిగతులలో ఎన్నో మార్పులు వచ్చాయి. దీని వల్ల లోబడే తీరునుండి సమానత్వం కోసం చేసే ప్రయత్నంలో సంఘర్షణలు కుటుంబంలో చోటు చేసుకుంటున్నాయి. చివరికి వివాహాలకు విలువ లేకుండా పోయింది. విడాకులకు దారి తీస్తున్న పరిస్థితులు అధికంగానే ఉన్నాయి. భారతీయ కుటుంబ వ్యవస్థలో ఇదో కొత్త ధోరణ ఉమ్మడి కుటుంబాలల్లో ఇలాంటి ఆలోచనకు చోటుండేదికాదు.

వ్యష్టికుటుంబ జీవన విధానంలో వైయక్తిక వాదన పెరుగుతోంది. ప్రతివ్యక్తి తన గురించి, తన ఆలోచన ప్రకారమే జీవితాన్ని గడపాలనే భావన ఎక్కువ అవుతుంది. తల్లితండ్రులకు, యువతరం ఆలోచన రీతులకు అంతరం కనిపిస్తోంది. నవల నవనాగారిక సమాజంలో ఎన్నో కుటుంబాలు విచ్ఛిన్నమవుతున్నాయి. డబ్బు సంపాదన మోజులో పడి కనీసం భార్యభర్తలు, పిల్లలు కలిసి కూర్చొని ఒకరినొకరు పలకరించుకునే సమయం చిక్కడం లేదంటే కుటుంబ వ్యవస్థ ఏమైపోతోందో "ఇలాంటి **జాతీయ సదస్సులు చర్చించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందనడంలో ఏ మాత్రం అతిశయోక్తి కాదు.** ఉమ్మడి కుటుంబాలల్లో కలిసిమెలిసి మనగలిగే మనస్తత్వాలు లోపించి నేడు పెళ్లైన మరునాడే వేరే కాపురం పెట్టుకుని జంటలుగా ఒంటరై పోతున్నారు. సలహాలిచ్చే పెద్ద దిక్కు లేకపోవడంతో, ఆత్మీయులు దూరం కావడం, కనీసం మనసులోని బాధలను పంచుకునే బంధువులు కరువవ్వడం నేటి సమాజంలో మనకు కనిపించే సజీవ దృశ్యాలు: ఇప్పుడు వివాహంలో సహజీవన పద్ధలు కూడా వస్తూ తల్లిదండ్రులను భయభ్రాతులకు గురిచేస్తున్నాయి.

ప్రతి మనిషికీ కుటుంంబమే మొదటి పాఠశాల సమాజానికి సంబంధించిన చాలా విషయాలు కుటుంబం ద్వారానే నేర్చుకుంటాం. ముఖ్యంగా సమిష్టి కుటుంబ వ్యవస్థలో రెండుమూడు తరాలకు సంబంధించిన వ్యక్తులుంటారు. కాబట్టి సమాజానికి సంబంధించిన నైతిక విలువలు, ఆచార వ్యవహారాలు నేర్చుకునే అవకాశం పుష్కలంగా దొరికేది. అందువల్ల బలహీనపడుతున్న కుటుంబాలను, విచ్ఛిన్న మవుతున్న కుటుంబాల మధ్య సఖ్యత పెంపొందించే ఉద్దేశ్యంతో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 1992 మే నెల 15 వ తేదీన అంతర్జాతీయ కుటుంబవ్యవస్థను జరుపుకోవడాన్ని నిశ్చయించింది. అందువల్ల నేటి తరానికి ఉమ్మడి కుటుంబానికి, న్యూక్లియర్ కుటుంబాల మధ్య ఉండే అగాధాన్ని పూడ్చి, భావితరాలకు ఆదర్శవంతమైన కుటుంబాలను వాటి పూర్వ వైభవాన్ని తిరిగిపొందే విధంగా సదస్సుతో పాటు తల్లితండ్రులుగా చర్చించాల్సిన బాధ్యతను గుర్తిద్దాం.

సంప్రదించిన గ్రంథాలు

1. తెలుగు అకాడమి – సమాజ శాస్త్రం పరిచయం – సూత్రాలు

2. తెలుగు అకాడమి – సమాజశాస్త్రం పరిచయం

3. **Maciver and Page - Society**

4. **Paul B. Hurton and Charles L.HUNT - Sociology**

5. **Kingsley Davis - Human Society**

Govt of India Approved | UGC Sponsored

# Proceedings of the International Conference on Impact of Languages, Literature and Education on Intellectual Property Rights 2020

**Feb 28-29, 2020**




Organized by

## SIR C R REDDY COLLEGE ELURU

Aided, Autonomous, CPE and Thrice Accredited with A Grade by NAAC
College with Potential for Excellence | An ISO 9001:2015 Certified Institution

in collaboration with

## IMRF Institute of Higher Education & Research

www.imrfedu.org | Vijayawada, India

## CONTENTS


| | | |
|---|---|---|
| EL021A | THE LANGUAGE AND THOUGHTS OF SOCIO- COMMUNISM IN "MAHAPRASTHNAM" BY SRI SRI<br>*Bhukya Shekar* | 73 |
| EL024A | **యాత్రికులు - ఆంధ్రుల ప్రస్తావన**<br>కనపాల. జోసఫ్ | 74 |
| EL051A | "THE ESSENCE OF TECHNOLOGICAL EDUCATION" "A DISCUSSION" ON INTELLECTUAL PROPERTY RIGHTS<br>*Bukya Anil Kumar* | 75 |
| EL067A | ISSUES AND CHALLENGES IN LANGUAGE LEARNING ON SECONDARY EDUCATION<br>*S.Mary Kamala, Dr.D.Nagaraja Kumari* | 76 |
| EL071A | EDUCATION, CITIZENSHIP AND NATIONHOOD<br>*Kotari Surya Chandrasekhar, Md. Mohaboob Basha* | 77 |
| EL078A | **मेधासम्पत्तिसम्बन्ध्यधिकारेषु भाषासाहित्यविद्यानां प्रभावः**<br>डा. कप्पगन्तु शङ्करसाईबाबु | 78 |

# యాత్రికులు - ఆంధ్రుల ప్రస్తావన

కనపాల. జోసఫ్

ప్రాంతీయ, జాతీయ అంతర్జాతీయ భాషా సాహిత్యాలపై ఇటీవల కాలంలో సదస్సులు నిర్వహించటం మంచి పరిణామం. దీనివల్ల ఆయాదేశాల సంస్కృతీ సాంప్రదాయాలు తదితర విషయాలను ఏక కాలంలో తెలుసుకోవడానికి అవకాశం కలుగుతుంది. అసలు ఏదేశానికైనా భాషా సంస్కృతుల్లో ఆ దేశ మనుగడకు మూల స్థంభాలు. అందువల్ల యిలాంటి అంతర్జాతీయ సదస్సులో ఎన్నుకునే అంశాలకు ఎల్లలు అనేవి ఉండవు. కనుక నా పత్ర సమర్పణకు సంబంధించిన వ్యాసం కూడా ఆ కోవలోకి వస్తుందని భావిస్తూ.. అంతర్జాతీయ దేశాలైన చైనా, టిబెట్ దేశాలలో తెలుగు వారితో వుండే సంబంధాలను ఈ వ్యాసంలో ప్రస్తావించాను.

***

కనపాల. జోసఫ్
ఆంధ్రోపన్యాసకులు
ఆంధ్ర క్రైస్తవ కళాశాల
గుంటూరు.

ISBN 978-81-944859-5-7

# ప్రకాశిక

## గురజాడ సమగ్రసాహిత్య వ్యాససంకలనం

గౌరవ సంపాదకులు
రవీంద్రుడు గురజాడ
అరుణ గురజాడ
డా॥ కొవ్వలి గోపాలకృష్ణ

ప్రధాన సంపాదకులు
డా॥ టీ. సత్యనారాయణ
పుల్లా రామాంజనేయులు
డా॥ ఎం. ప్రసాద్
డా॥ ఎం. గిరిబాబు
డా॥ పి.బి. సంజీవరావు

సంపాదకులు
డా॥ ఎం. రవికుమార్
డా॥ ఓ. సరస్వతి
శ్రీ జి. వేణు
శ్రీ పి. గోవిందరావు

VOLUME 1

 ISBN : 978-93-87540-23-1

111. గురజాడ కవిత్వం – ఆధునిక దృక్పథం 579
డా. పట్టపు. శివకుమార్
112. మహా కవి గురజాడ – గేయ సాహిత్యం 588
డా. సి. దేవేంద్రప్ప
113. దిద్దుబాటు కథ – పరిశీలన 595
వేముల శరణ్య
114. సంప్రదాయ సాహిత్యపు గురుజాడ – గురజాడ 599
తాతా శ్రీనివాస రమాసత్య సందీప్ శర్మ
115. మహాకవి గురజాడ గేయ కవిత్వం – సామాజిక పరిశీలన 604
గౌతమి రాచర్ల
116. గురజాడ రచనలు : సంఘ సంస్కరణలు 609
డా॥ కె. వెంకటేశ్వర్లు
117. ఆధునిక కవిత్వానికి వెలుగుజాడ – గురజాడ 617
చిలుకూరి సోమయాచారి
118. గురజాడ కన్యాశుల్కం – సంస్కృత విశేషాలు 622
సి. దుర్గ
119. కవిశేఖర మన గురజాడ 628
వై.జనార్ధనరావు
120. స్త్రీ విద్య ప్రాధాన్యాన్ని గుర్తించిన గురజాడ 631
డా॥ పొందరి లక్ష్మణరావు
121. గురజాడ రచనల్లో స్త్రీ పాత్రలు 636
ఎస్. మాధవీలత,
122. కొండుబట్టీయం నాటకంలోని – స్త్రీపాత్రలు మనస్తత్వచిత్రణ 641
కొల్లూరు లలితా జ్యోతిర్మయి,
123. గురజాడ కథలు – సామాజిక విశ్లేషణ 646
డా. జరుపుల రమేష్
124. బాధ్యతాయుత సంస్కరణోద్యమకర్త కవి గురజాడ 654
డా॥ పి. జాన్ కిరణ్‌బాబు
125. तेलुगु का प्रसिद्ध सामाजिक नाटक कन्या – शुल्कम 660
– डा. हरिराम प्रसाद पसुपुलेटि
126. గురజాడ వారి పుత్తడిబొమ్మ 662
జోసఫ్ కె.
127. గురజాడ కథల్లో సమకాలీన సమస్యలు–సమాధానాలు 667
డా.దండెబోయిన పార్వతీదేవి
128. గురజాడ గేయ సాహిత్యం – ముత్యాలసరాలు 673
గురజాడ దారి–వెలుగుల రహదారి
డా॥ కె. కృష్ణమూర్తి
129. గురజాడ రచనల్లో నవ్యత నాటకం – కన్యాశుల్కం 678
కత్తి శ్రావణి
130. సంఘసంస్కరణ కర్త గురజాడ అప్పారావు 682
డా॥ డి. పద్మజ
131. సంఘ సంస్కరణ పునాది – కన్యాశల్య మనాది 685
డా॥ ఎ. విమల

 ISBN : 978-93-87540-23-1

# గురజాడవారి పుత్తడిబొమ్మ

జోసఫ్. కె
ఆంధ్రోపన్యాసకులు
ఆంధ్రక్రైస్తవ కళాశాల,
గుంటూరు.

పుత్తడిబొమ్మ పూర్ణమ్మ గురజాడ అప్పారావు రచించిన కరుణ రసాత్మక గేయం. ఈ గేయ ఇతివృత్తం కన్యాశుల్కం అనే దురాచారం. నాటి సమాజంలోని కన్యాశుల్కం దురాచారానికి బలి అవుతున్న బాలికల పట్ల అత్యంత కరుణతో, వారికి సమాజం చేస్తున్న దురన్యాయాన్ని కళ్ళకు కట్టే ఉద్దేశంతో అటువంటి చిన్నారి బాలికలకు ప్రతినిధిగా పూర్ణమ్మ అనే పాత్రను సృష్టించి కథనాత్మకమైన కావ్యంగా, అత్యంత కరుణరస ప్లావితమైన రసభరితమైన గేయంగా పూర్ణమ్మ కథ పేరుతో ఈ రచన చేసారు గురజాడ. 'పుత్తడిబొమ్మా పూర్ణమ్మా' అంటూ అందచందాల రాశిపోసిన ముగ్ధ అయిన ఓ కన్యబ్రతుకు, మూఢాచారానికి బలయిన తీరును ఈ కథలో వివరించారు గురజాడ. ఇది కన్యాశుల్కం ద్వారా చిన్న వయసులోనే ధనం ఆశతో పిల్లల్ని ముసలి వరులకు తండ్రులు పెళ్ళి చేయడాన్ని ఇతివృత్తంగా రచించిన గేయమ్ పుత్తడిబొమ్మ పూర్ణమ్మ.

**నేపథ్యం :**

అయితే నాడు మొత్తం సమాజమంతా ఈ కన్యాశుల్కం దురాచారానికి బలి అయ్యినదంటే నేడు నమ్మసఖ్యంగా ఉండకపోవచ్చు. పూర్ణమ్మ అనే బాలిక బ్రతుకు, మూఢాచారానికి బలయిన తీరు, ఆ విషాదకర మరణానికి మూల కారణం ఏమిటి. ఇటువంటి రుగ్మతకు కారణం కులమా, సమాజామా అని ప్రశ్నిస్తే, ఈ జాడ్యం కేవలం ఒక కులానికే పరిమితమైనదా లేదా మొత్తం నాటి సమాజానికంతటికి చీడలా వ్యాపించినదా అని తర్కిస్తే చర్చ శాస్త్రీయ ధోరణివైపు, వాస్తవాల వైపు వెళ్ళాల్సివుంటుంది. ఈ కన్యాశుల్కం దురాచారానికి ముగింపుగా బలవన్మరణం పొందడం లేదా విధవాపునర్వివాహం లేకుండా కన్యగానే మిగిలిపోవడం అనేది నాడు అన్ని కులాలలో కనిపించినదా లేదా కేవలం సనాతన బ్రహ్మణ కులాలలోనే కనిపించినదా అన్న కోణం నుంచి కూడా పరిశీలించాల్సి వుంటుంది.

 ISBN : 978-93-87540-23-1

ముందుగా సమస్య ప్రభావ పరిధి ఏమిటి అని చూడాల్సివుంటుంది. ఏదైనా ఒక సమస్య యొక్క దుష్ప్రభావం సమాజంలోని కొద్ది కులాలకే పరిమితమై వుంటే మౌలికంగా ఆ సమస్యను కుల సమస్యగానే పరిగణిస్తూ ఉంటాము. అలా కాక సమస్య దుష్ప్రభావం సమాజంలోని అధిక శాతం ప్రజలందరిలోను కనిపిస్తుంటే లేదా ఎక్కువ సంఖ్యలోని కులాలకి వ్యాపించి అతలకుతలం చేస్తుంటే దానిని మొత్తం సమాజాన్ని పట్టి పీడిస్తున్న సమస్యగా, సామాజిక సమస్యగానే పరిగణించాల్సి వుంటుంది. ఈ విధంగా కన్యాశుల్కం సమస్య దుష్ప్రభావ పరిధిని పరిశీలించాల్సి వుంటుంది. నాడు మొత్తం సమాజం జనాభాలో బ్రహ్మణ సామాజిక వర్గం 5 శాతానికి కాస్త అటూ ఇటూగానే ఉండి వుంటుంది. మిగిలిన జనాభాలో 60–70 శాతం బలహీన దళిత వర్గాలు కాగా మిగిలిన బ్రహ్మణేతర అగ్రవర్ణాలు 20 శాతం లోపే ఉండవచ్చు. ముప్పిరిగొన్న చాందస భావాలు, మార్పును ప్రతిఘటించే భావజాలం ఎక్కువగా వున్న చాందస సమాజం పై ఇటువంటి ఆచారాల ప్రభావం దారుణంగా కనిపిస్తుంది. అయితే అంతిమంగా ఇటువంటి దురాచార దుష్ప్రభావానికి బలయ్యేది అటువంటి చాందస సమాజంలోని అన్నెం పున్నెం ఎరుగని నోరు మెదపని పిల్లలే స్త్రీలే అన్నది అనాది నుండి మనకు తెలిసినదే. ఒక పూజరింటను పుట్టిన పుత్తడి బొమ్మే పూర్ణమ్మ. అటువంటి చాందససమాజపు వడిలో పుట్టి పెరిగిన బాలిక కాబట్టే ఆమె జీవితం విషాదకరంగా ముగిసి కంట తడి పెట్టిస్తుంది. అదే ఆ పసి మొగ్గ వేరే సామాజికవర్గపు వడిలో పూసి వుంటే ఫలితం ఇంత దారుణంగా చిదిమివేయబడి వుండేది కాదు అని చెప్పవచ్చును.

నాటి జనాభాలో 60–70% జనాభా గల బలహీన దళిత వర్గాలలో అటువంటి విపత్కర పరిస్థితులలో ఆ స్త్రీ పునర్వివాహానికి బలహీన వర్గాల సమాజం మద్దతు తప్పనిసరిగా వుండేది. కారణం నిత్యం బ్రతుకు పోరాటం చేసే దళిత వర్గాలకు తమ స్త్రీలను అలాంటి చాందస భావాలతో శ్రమశక్తికి దూరం చేసుకొనే సామాజిక ఏర్పాటు, కట్టుబాట్లు లేకపోవడమే. ఆయా దళిత కులాలలో స్త్రీలు పురుషులతో సమానంగా కష్టపడడం అన్నిటికీ మించి స్త్రీ శ్రమశక్తి అవసరాలు నాటి దళిత సమాజాలలో తప్పని సరి కావడంతో వారు తమ స్త్రీలను ఉత్పత్తి ప్రకియకు దూరం చేసుకోలేదు. అలా దూరం చేసుకొన్న రోజున ఆయా దళిత కులాలు మనజాలలేవు కూడా. అందువల్లనే అటువంటి చాందస ఆచార

 ISBN : 978-93-87540-23-1

దుష్ప్రభావాలు బలహీన దళిత సామాజికవర్గాలలో కనిపించవు. అందుకే చరిత్రలో బలహీన దళిత వర్గాల బాలికలు బాలవితంతువులుగా మిగిలిపోయిన ఉదంతాలు మనకు కనిపించవు. అదే విదంగా బ్రహ్మేణేతర అగ్ర వర్ణాల (20% ప్రజలు) విషయానికి వస్తే వారు నాటి సమాజంలో ఆర్థిక పరంగా, శక్తి పరంగా ఆధిపత్యం చెలాయించేవారు. ఆ సుసంపన్నమైన ఉన్నత సమాజాల వారు చాందసవాద ఆచారాలను పేరుకు పాటించినా వాటి దుష్ప్రభావం వల్ల తమకు నష్టం కలుగుతుంటే ఎంత మాత్రం సహించబోరు. వారు ఆ ఆచారపు దుష్ప్రభావాలను పరిగణనలోనికి తీసుకొనడానికి సాధ్యమైనంత వరుకు నిరాకరిస్తూనే వుంటారు. ఆర్థికంగా, శక్తిపరంగా వున్న నేటి ఉన్నత వర్గాలు కూడా ప్రాచీన ఆధారాలను పైపైకి పాటిస్తున్నట్లు మనకు కనిపిస్తున్నప్పటికి వాటి వల్ల కలిగే దుష్ప్రభావ ఫలితాలను లెక్క చేయకపోవడం నేటికి మనకు అనుభవైకవేద్యమే. ఈ విధంగా బ్రహ్మణేతర అగ్ర వర్ణాల స్త్రీలు బాల్యంలోనే కన్యాశుల్కం దురాచారానికి బలైనప్పటికి ముసలి భర్త మరణాంతరం ఆ బాలికల విధవ పునర్వివాహానికి ఆయా ఆధిపత్య సమాజాలు పెద్దగా అభ్యంతరాలు తెలియజేసిన దాఖలాలు చరిత్రలో మనకు కనిపించవు. దీనిని బట్టి ప్రధానంగా నాటి సమాజంలోని 95 శాతం వున్న ప్రజల్లో ఈ కన్యాశుల్కం దురాచారానికి ముగింపుగా బలవన్మరణం పొందిన పూర్ణమ్మ లాంటి బాలికలూ, జీవచ్ఛవాలాంటి బాలవితంతువులూ కనిపించరు అని తెలుస్తుంది. అంటే నాటి జనాభాలో కేవలం 5 శాతం వున్న ప్రజల్లోనే (అనగా సనాతన బ్రహ్మణ సామాజికి వర్గంలోనే) ఆ దురాచారానికి బాలికలు బలి కావడం మనకు గోచరిస్తుంది.

## పుత్తడిబొమ్మ పూర్ణమ్మ పూర్తి గేయం

| | |
|---|---|
| మేలిమి బంగరు మెలతల్లారా! | ఆటపాటల పేటికలాలా! |
| కలువల కన్నుల కన్నెల్లారా! | కమ్మని మాటల కొమ్మల్లారా! |
| తల్లులగన్నా పిల్లల్లారా! | అమ్మలగన్నా అమ్మల్లారా! |
| విన్నారమ్మా ఈ కథను? | విన్నారమ్మా మీరీ కథను? |
| | |
| కొండల నడుమను కోనొకటున్నది! | పూజారింటను పుట్టెను చిన్నది |
| కోనకి నడుమా కొలనొకటుంది! | పుత్తడిబొమ్మా పూర్ణమ్మా, |

 ISBN : 978-93-87540-23-1

కొలని గట్టునా కోవెలన లోపల
వెలసెను బంగరు దుర్గమ్మ.

ఏయే వేళల పూసే పువ్వుల
ఆయా వేళల అందించి
బంగరు దుర్గను భక్తితో కొలిచెను
పుత్తడిబొమ్మా పూర్ణమ్మ

పళ్ళను మీరిన తీపుల నడలును
పువ్వుల మీరిన పొడుములును
అంగము లందున అమరెను పూర్ణకు
సొరులు మించెను నానాటన్

ఆమని రాగా దుర్గకొలనులో
కలకల నవ్వెను తామరలు
ఆమనిరాగా దుర్గ వనములో
కిలకిల పలికెను కీరములు

ఆటల పాటలతోటి కన్నియలు
మొగుడు తాతయని కేలించ
ఆటలపాటల కలియక పూర్ణిమ
దుర్గను చేరి దుక్కించే

పసుపురాసిరి బంగారు మేనికి
జలకములాడెను పూర్ణమ్మ
వదినెలు పూర్ణకు పరిపరి విధముల
నేర్పులు మెరసికై చేసీ

చినదల నందర కౌగిట చేర్చుకు
కంటను బెట్టెను కన్నీరూ!

అన్నల తమ్ముల కనుగైదుర్గకు
పూజలు పువ్వులు కోసేది.

ఏయే ఋతువుల పండే పళ్ళను
ఆయా ఋతువుల అందించి
బంగరు దుర్గను భక్తితో కొలిచెను
పుత్తడిబొమ్మా పూర్ణమ్మ.

కాసుకులోనై తల్లీ తండ్రి
నెనరూ న్యాయం విడనాడి
పుత్తడిబొమ్మను పూర్ణమ్మనువొక
ముదసలి మొగుడుకు ముడి వేస్తి

ముద్దు నవ్వులూ మురిపెములూమరి
పెనిమిటిగాంచిన నిమి,మున
బూసెను కన్నియ ముఖకమలమ్మున
కన్నుల గ్రమ్మెను కన్నీరు.

కొన్నాళ్ళకు పతి కొనిపోవచ్చెను
పుత్తడిబొమ్మను పూర్ణమను
చీరెలు సొమ్ములు చాలగదెచ్చెను
పుత్తడి బొమ్మకు పూర్ణమకు.

పెద్దలకప్పుడు మొక్కెను పూర్ణము
తల్లిదండ్రిదీవించి
దీవన వింటూ పక్కున నవ్వెను
పుత్తడిబొమ్మా పూర్ణమ్మ!

"అన్నల్లారా, తమ్ముల్లారా!
అమ్మను అయ్యను కానండి

 ISBN : 978-93-87540-23-1

అన్నల తమ్ముల నప్పుడు పలికెను
పుత్తడిబొమ్మా పూర్ణమ్మా
బంగరు దుర్గను భక్తితో కొలవం
డమ్మల కమ్మా దుర్గమ్మ

"ఆయావేళల పూసే పువ్వుల
ఆయా ఋతువుల పళ్ళన్నీ,
భక్తిని తెచ్చీ శక్తికి యివ్వం
డమ్మల కమ్మా దుర్గమ్మ
నలుగురు కూచుని నవ్వే వేళల
నా పేరొక తరి తలవండి
మీమీ కన్న బిడ్డల నొకతెకు
ప్రేమనూ నా పేరివ్వండి".

బలబల కన్నుల కన్నీరొలికెను
పుత్తడిబొమ్మకు పూర్ణమకు
కన్నులు తుడుచుకు కలకల నవ్వెను
పుత్తడిబొమ్మ పూర్ణమ్మ
వగచిరి వదినెలు, వగచరి తమ్ములు
తల్లియు కంటను తడిబెట్టన్
కాసుకులోనై అల్లుని చూసుకు
ఆనందించెను అయ్యోకడె.

యెప్పటి యట్టుల సాయంత్రమ్మున
యేరిన పువ్వులు సరిగూర్చి
సంతోషమ్మున దుర్గను కొలవను
వొంటిగ పోయెను పూర్ణమ్మ
ఆవులు పెయ్యలు మందలు జేరెను
పిట్టలు చెట్లను గుమిగూడెన్
మింటను చుక్కలు మెరయుచు పొడమెను
యింటికి పూర్ణము రాదాయె

చీకటి నిండెను కొండల కోనల
మేతకు మెకములు మెసల జనెన్
దుర్గకు మెడలో హారములమరెను
పూర్ణమ యింటికి రాదాయె.
కన్నుల కాంతులు కలవల చేరెను
మేలిమి జేరెను మేని పసల్!
హంసల జేరెను నడకల బెడగులు
దుర్గను జేరెను పూర్ణమ్మ.

పై గేయం ద్వారా గురజాడవారు నాటి సమాజంలోని సనాతనాచారాలను మన కనులముందు నిలిపి వాటి పరిష్కార మార్గాలను అందించి పూర్ణమ్మలాంటి వాళ్ళు ఎప్పటికి పుత్తడి బొమ్మలాగే ఉండాలి అని ఆకాంక్షించారు.

* * *

జాతీయ సదస్సు ప్రత్యేక సంచిక

# బహుజన అభ్యుదయ దళిత సాహిత్యం : ఆధునిక దృక్పథం

౨౯ & ౩౦ నవంబర్ ౨౦౧౮




డా. శ్రీపురం యజ్ఞశేఖర్

సంపాదకులు, సదస్సు సంచాలకులు

తెలుగు శాఖ మద్రాసు క్రైస్తవ కళాశాల

తాంబరం, చెన్నై - ౬౦౦ ౦౫౯

| క్ర.సం. | పత్రసమర్పకుల పేరు - విషయం | పుట-సంఖ్య |
|---|---|---|
| 1 | జన్నభట్ల జీతగాడు కథ – సామాజిక స్పృహ : మట్టా హారిక | 1 |
| 2 | అభ్యుదయ చైతన్య చిహ్నంగా ఎల్.ఆర్.స్వామి కథలు : పి.ఇందిరాజ | 6 |
| 3 | ఆచార్య కొలకలూరి ఇనాక్ "త్రిద్రవ పతాకం" – తాత్వికత : డా. యం. విజయశ్రీ | 11 |
| 4 | ఆచార్య కొలకలూరి ఇనాక్ "అస్పృశ్య గంగ" – దళితస్త్రీ సామాజిక చైతన్యం : కె. పుణ్యవతి | 16 |
| 5 | అభ్యుదయ కవిత్వం – ఆధునిక దృక్పథం : డా. డి.ఉదయకుమారి | 20 |
| 6 | గురజాడ రచనల్లో సర్వజనీనత సర్వకాలీనత : డా. పి.ఎస్. మైథిలి | 26 |
| 7 | అకాండ తాండవం – దళిత తాత్త్విక దృక్పథం : బి. అనిల్ కుమార్ | 30 |
| 8 | ఇనాక్ పై సమాజ ప్రభావం – సమాజంపై ఇనాక్ ప్రభావం : ఎం. సంతోష్రూప | 35 |
| 9 | డా. ఆశావాది ప్రకాశరావు గారి సాహిత్యం – అభ్యుదయ ప్రస్థానం: డా. పాలుట్ల భారతీరమేశ్ | 39 |
| 10 | తెలుగు సాహిత్యంలో బహుజన వచన కవిత్వం – సామాజిక భూమిక : రాఘవేందర్ కె | 45 |
| 11 | బహుజన సాహిత్యం –సమ సమాజ స్థాపన : డా.సి.హెచ్.వెంకట రాజారెడ్డి | 51 |
| 12 | అడిగోపుల వెంకటరత్నం కవిత్వం – దళితవాద దృక్పథం : డా.ఎన్.భీమన్న | 55 |
| 13 | దళిత సాహిత్యంలోని కవితా సంకలనాలు – విశ్లేషణ : ఎన్.లలిత | 62 |
| 14 | దళిత సాహిత్యం – ఆవిర్భావ వికాసాలు : జి. శ్రీనివాస్ | 67 |
| 15 | అభ్యుదయ వాది, మానవతా వాది – గురజాడ : డా.శ్రీపురం యజ్ఞ శేఖర్ | 71 |
| 16 | దళిత సాహిత్యంలో – పద్య కవిత్వం – కుల నిర్మూలన : కనపాల జోసెఫ్ | 75 |
| 17 | దళిత సాహిత్య దళ కేతనం – మద్దూరి : డా.విస్తాలి శంకరరావు | 79 |
| 18 | గబ్బిలంలోని సంఘ సంస్కరణ, కులమత నిర్మూలనాంశాలు : డా.బి.చిన్న వెంకటేశ్వర్లు | 85 |
| 19 | గిరిజన సంస్కృతి – కళలు – సాహిత్యం : మూడ్ రాజు | 90 |
| 20 | జాషువా కవిత్వం – ప్రతిభా వ్యుత్పత్తులు : రాంభట్ల వేంకటరాయశర్మ | 95 |
| 21 | అభ్యుదయ కవులు – సామాజిక దృక్పథం : డా.డి.జ్యోతమ్మ | 99 |
| 22 | మా పల్లె పద్య కావ్యము – దళిత జీవన చిత్రణ : కొలిపాక అరుణ | 110 |
| 23 | కుల వృత్తుల సౌందర్యం – విద్య ఆవశ్యకత : దారిపోగు ప్రకాశ్ & డా. అంజనేయుడు | 114 |
| 24 | కుసుమ ధర్మన్న : డా.ఎస్.ఎలిజబెత్ జయకుమారి | 121 |
| 25 | అభ్యుదయ కవితా మహాప్రస్థాన యుగకర్త శ్రీ శ్రీ – ఆధునిక దృక్పథం : దాసరి సుశీల్ ప్రత్యూష | 126 |
| 26 | సమసమాజ స్థాపకుడు జాషువా : డా.జి.నళిని | 130 |
| 27 | దళిత సాహిత్యోద్యమ కవిత్వం – ఆధునిక దృక్పథం : డా.ఇస్తర్ల ప్రసూన కుమారి | 139 |

# దళిత సాహిత్యంలో - పద్య కవిత్వం - కుల నిర్మూలన

కనపాల జోసఫ్ ఆంధ్రోపన్యాసకులు ఆంధ్రక్రైస్తవ కళాశాల, గుంటూరు

"దళితము" అనే శబ్దానికి "ఖండింపబడినది, ఛేదింపబడినది, విసిరివేయబడినది" అనే అర్థాలు నిఘంటువులలో మనకు కనిపిస్తున్నాయి.

అస్పృశ్యత కారణంగా సమాజం నుండి "విడగొట్టబడిన" వారనే అర్థంలో సాహితీవేత్తలు దళితులను వివరిస్తున్నారు. ప్రత్యేకించి ఒక్క కులం లేదా కొన్ని కులాలు మాత్రమే పరిమితం చేసుకొని దళిత శబ్దాన్ని ఉపయోగించుటం సరికాదనే వాదనలు కూడా చాలా ఉన్నాయి.

సామాజిక వ్యవస్థలో సరైన స్థానం లభించని హరిజన, గిరిజన, బడుగు, బలహీన వర్గాలు మున్నగు వారందరికీ ఈ 'దళిత' శబ్దం వర్తిస్తుంది.

- శతాబ్దాల తరబడి జరిగిన పోరాటంలో వ్యక్తమైన ఆత్మ గౌరవ నినాదం "దళితవాదనివాదం".
- మతాన్ని ఆధారం చేసుకొని ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో జరిగే వివక్షను ప్రశ్నించే శబ్దం 'దళితవాదం'.
- సమాజంలో నిమ్న స్థాయిలో బతుకీడుస్తూ, ఆ కష్టాల నుండి బయటపడటానికి శాస్త్రవిజ్ఞానాన్ని విశ్వసిస్తూ, హేతువాద భావనా బలంతో పోరాడుతూ, అస్తిత్వం కోసం నిత్యం ప్రయత్నించే వారికి ప్రాతినిధ్యం వహించేదే "దళిత శబ్దం".

ఇలా "దళిత" శబ్దం గురించి రచయితలు భిన్న కోణాల్లో వివరించారు. అయితే 1971న బొంబాయి నుండి వెలువడిన మరాఠీ "దళిత పాంథర్స్ మ్యానిఫెస్టో" దళిత శబ్దాన్ని ఈ విధంగా వివరించింది.

సామాజికంగా నిమ్నస్థానంలో ఉన్న అనుభవిస్తున్న ప్రజలు దళిత శబ్దాన్ని ఆత్మగౌరవానికి ప్రతీకగా భావిస్తున్నారు. చారిత్రక ఆధారాలను బట్టి వీరిని అవర్ణులు, అతిశూద్రులు, అనార్యులు, దాసులు, దస్యులు, ప్రతిలోములు, అంత్యజాలు, అంత్యవాసులు, అంత్యులు, అసురులు, చండాలురు, బాహ్యులు, మ్లేచ్ఛ్యులు, హీనులు, అస్పృశ్యులు, అంటరానివాళ్ళు, పంచములు, హరిజనులు వంటి వివిధ పేర్లతో పిలిచారు. అయితే పంచములు, హరిజనులు శబ్దాలతో కొన్ని వందల సంవత్సరాలుగా వీరిని పిలిచేవారు.

భారత స్వాతంత్రోద్యమకాలంలో నర్సీమెహతా అనే ఓ రచయిత పెట్టిన "హరిజన" శబ్దాన్ని మోహనదాస్ కరమ్‌చంద్‌గాంధీ విస్తృతంగా ప్రాచుర్యంలోకి తెచ్చారు. మతపరంగా దేవుని బిడ్డలనే అర్థంలో ఆ శబ్దాన్ని ప్రచారం చేశారనీ, అది తమ ఆత్మగౌరవభంగకరమని దళితులు నిరసించారు. అప్పటినుండి "దళిత" శబ్దం ఆత్మ గౌరవానికి సమైక్య శక్తికి ప్రతీకగా ప్రయోగంలో ఉంది. ఆ శబ్దంతో పిలిపించుకోవడానికి ఇష్టపడుతూ, ఆ పేరుతోనే తమ భావాలను వివిధ సాహిత్యప్రక్రియలుగా అందిస్తున్నారు. అన్ని భారతీయ భాషల్లోనూ "దళిత సాహిత్యం" పేరుతోనే రచనలు చేస్తున్నారు.

దళితుల జీవన విధానాన్ని చైతన్యవంతంగా వర్ణించిన సాహిత్యం దళిత సాహిత్యమవుతుంది. దళితుల అభ్యున్నతి కోసం ఎవరు రాసిన అది దళిత సాహిత్యంగానే పరగణించవచ్చునని విమర్శకులు భావిస్తున్నారు. దళితులే తమ సమస్యలకు ప్రతిస్పందించి రాస్తే దాన్ని "ఆత్మాభిమానం వాదం"గానూ దళితేతరులు దళితుల పక్షాన్ని వహించి రాస్తే దాన్ని "ఉదారవాదం"గానూ పిలుస్తున్నారు.

దళిత సాహిత్యం మరాఠీ భాషలో ముందుగా స్థిరపడి, తరువాత భారతీయ భాషలన్నింటిలోనూ విస్తరించింది. కొంతమంది మరాఠీ రచయితలు దళిత సాహిత్యాన్ని వివరించారు.

" This literature i closely assiciated with the hopes for freedom of a group of people who as untouchables are victims of social, economic adn cultural in equalities" - Arjun Dangle. "The Dalit liteature was an all out plebeian attack on the orthodox establishment" - Latha Murugakar.

" Any work of literature which seeks to express to express in words, the people of those sections of humanity which are oppressed and which are engaged in struggle for there existence to be called in the broadcst seance, dalit literature" - Harish Mangalam.

దళిత సాహిత్యం -చారిత్రక నేపథ్యం అపౌరుషేయాలని భావించే వేదాల్లో (ఋగ్వేదం -10వ మండలం పురుషసూక్తం) చాతుర్వర్ణ వ్యవస్థ గురించి ప్రస్తావన కనిపిస్తుంది. దాని ప్రకారం భారతదేశంలో కులవ్యవస్థ సాంఘిక అసమానతలకు కారణమయ్యింది. కులం వల్ల కలిగిన అసమానతలపై బౌద్ధం, జైనం, చార్వాకం మొదలైనవి నిరసనను తెలిపాయి. అవి కులనిర్మూలనకంటే అహింస, జ్ఞానబోధ, బౌద్ధిక దృక్పథాల పై ప్రధాన దృష్టిని కేంద్రీకరించాయి.

- ప్రాచీన, సాంప్రదాయిక స్వభావం కలిగిన సామాజిక నిర్మాణాన్ని (కుల వ్యవస్థని) తిరస్కరించటం.
- స్వేచ్ఛ,సమానత్వం, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం ఆశించే మానవతా దృక్పథాన్ని ఆశించటం.
- వాస్తవికతకు ప్రాధాన్యమిచ్చి జీవితానుభవాలను సృజనీకరించటం.
- దళితుల భాషను, ఆచార వ్యవహారాలను గౌరవించి, ఆత్మగౌరవాన్ని పెంపొందిచటం.
- అస్పృశ్యత కారణంగా దూరంగా విసిరేయబడిన వారిని ప్రధాన జీవన స్రవంతిలో కలపటం, కులాన్ని నిర్మూలించటం ప్రధాన లక్ష్యాలుగా గ్రహించటం.
- దళిత సాహిత్యాన్ని రాయటం వినోదం కోసం కాదనీ, సామాజిక చైతన్యం,సామాజిక పరివర్తనకు బాధ్యతయూతమైన పనిగా గుర్తించటం - దళితులు రాజ్యాధికారాన్ని చేపట్టే దిశగా సాహిత్యం ప్రేరణనివ్వటం.

తెలుగులో దళిత సాహిత్యం ప్రధానంగా "దళిత కవిత్వమే" అన్నంతగా కవిత్వం వెలువడింది. అదే స్థాయిలో కాకపోయినా కథలు కూడా ఎక్కువగానే వచ్చాయి. నవలలు, నాటకాలు కూడా వచ్చినా సంఖ్యాపరంగా కూడా చెప్పుకోదగినన్ని రాలేదు. దీర్ఘకావ్యం, పాటలు కూడా ఎక్కువగానే వెలువడ్డాయి. ఆత్మ కథ అనువాదాలు కూడా కొన్ని వచ్చాయి. 1985 తరువాత వచ్చిన రచనల్లో జీవితానుభవాలతో కూడిన దళిత చైతన్యం ప్రతిఫలిస్తుంది. వివిధ పుస్తకాలకు రాసిన ముందుమాటలు, పత్రికా వ్యాసాలలో, దళిత సాహిత్య విమర్శ వచ్చింది. విశ్వవిద్యాలయాల్లో దళిత సాహిత్యం పై పరిశోధనలు జరుగుతున్నాయి. అలా దళిత సాహిత్యం ప్రక్రియా వైవిధ్యాన్ని సాధించింది.

అస్పృశ్యతను నిరసిస్తూ 1909లో అజ్ఞాత కవి "మాలవాండ్ర పాట"లో " అందారు పుట్టిరీ హిందమ్మ తల్లికి - ఎట్టాగు ఎక్కువ బ్యాపన్లు మాకంటె అని నిలదీశారు." " మంచియన్నది మాలయైతే మాలనే అగుదున్ అని గురజాడ అన్నారు. జయధీర్‌తిరుమలరావు ప్రధాన సంపాదకత్వంలో వెలువడిన "దళితగీతాలు" (1993)లో చాలా వరకు అస్పృశ్యత నివారణకు ప్రయత్నించిన గేయాలున్నాయి. జాలా రంగస్వామి (1930)రాసిన "అంటరానివారెవరు"? అనే గేయం బొబ్బిలి యుద్ధం బుర్రకథ వరుసలో వీర రసాత్మకంగా సాగింది. నక్కా చిన వెంకయ్య "హరిజన కీర్తనలు" బాగా ప్రసిద్ధి పొందాయి. అస్పృశ్యతా నివారణకై శక్తివంతమైన పాటలు రాసిన వారిలో కుసుమ ధర్మన్న ప్రతిభావంతుడైన కవి. బోయి భీమన్న డా. బి.ఆర్.అంబేద్కర్‌పై రాసిన "జయ జయ అంబేద్కర్ (1992), మాష్టార్జీ " అందుకో దండాలు బాబా అంబేద్కరా" గేయాలు ప్రార్థనా గీతాలయ్యాయి. గద్దర్ " పొట్టకూటి కోసం పోలీసోడు" " దళిత పులులమ్మా"

గేయాలు, యువక " కర్మభూమిలో పూసిన ఓ పువ్వా గూడ అంజయ్య రాసిన " ఊరు మనదిరా, ఈ వాడ మనదిరా" గేయాలు దళితులను నేటికి ఉత్రూతలూగిస్తున్నాయి.

అస్పృశ్యతా నివారణను ప్రతిఫలించే గేయాలు మాత్రా చంధస్సులో పద్యాలలో దళితులు, దళితేతరులు రాశారు. 1915లో మంగిపూడి వేంకటశర్మగారి "నిరుద్ధ భారతం" ఛందోబద్ధ దళిత పద్యకావ్యాల్లో మొదటి రచన. ఆ తరువాత పేర్కొనదగిన పద్యాలు, కావ్యాలు, శతకాలు చాలా వరుకు వచ్చాయి. అయితే జాతీయోద్యమ సాహిత్యంలో భాగంగా గాంధీ ప్రభావంతో వెలువడినవి. కుసుమ ధర్మన్న (హరిజన శతకం-1933), కర్ణ వీర నాగేశ్వరరావు (అస్పృశ్యుల విజ్ఞప్తి -1936), బిర్నీడి మోషే (హరిజనాభ్యుదయం, పృథ్వీభాగవతం -1966), జోసెఫ్ కవి (కన్నీటి కబురు), గుర్రం జాషువా (గబ్బిలం -1941), కె.సిజాన్ (బహిష్కారం -1948, ధర్మచక్రం), ఎడ్లపల్లి సామ్యూల్ (చిక్కడు61963), మల్లవరపు జాన్ (విశ్వప్రకాశం -1974, అతుకుల బ్రతుకులు), తదితరులు ఎంతో మంది కవులు కుల నిర్మూలనను ఆకాంక్షిస్తూ తమదైన దృక్పథంతో పద్య కవిత్వాన్ని రాశారు. చందోబద్ధ పద్య కవిత్వం దళితుల దగ్గరకు చేరే సాహిత్య రూపం కాదని ఎనభయ్యో దశకంలో చాలా మంది వాదించినా ఈ కావ్యాలు వెలువడుతూనే ఉన్నాయి. గుర్రం జాషువా పద్యాలు నేటికీ దళితులకు ప్రేరణను కలిగిస్తూనే ఉన్నాయి.

దళిత సాహిత్యంతో పరిచయం ఉన్న ప్రతివారికి గుర్రం జాషువా రాసిన ఒక పద్యం అయినా నోటికి రాకుండా ఉండదు. ఆ పద్యాల్లో ఉండే వస్తువు, లాలిత్యం, మాధుర్యంతో రసభరితంగా ఉండటమే దానికి ప్రధాన కారణం. గబ్బిలం కావ్యంలో పరమేశ్వరునికి సందేశం పంపిస్తూ దళితుని గురించి జాషువాగారు వివరించిన పద్యాన్ని పరిశీలిద్దాం.

**ముప్పు ఘటించి పీని కులమున్, గలిమిన్ గబలించి దేహమున్**
**బిప్పి యొనర్చు నీ భరత వీరుని పాదము కందకుండగా**
**జెప్పులు కుట్టి జీవనము సేయును గాని నిరాకరింపలే**
**దెప్పుడు నప్పువడ్డది సుమీ భారతావని వీని సేవకున్**

దళితుల శ్రమను విలువ కట్టడం సాధ్యం కాదంటున్నారు కవి. దళితుల జీవన విధానంను వివరించి దళితులతో పాటు దళితేతరులు కూడా ఆలోచించే విధంగా నాటి జాషువాగారి రచన నేటి కులరహిత సమాజ స్థాపనకు నాందిగా నిలుస్తుంది. గాంధీ ప్రభావంతో దళితేతరుడైనా తుమ్మల సీతారామమూర్తి అస్పృశ్యతా నివారణను కోరుతూ...............

**" హరిజనుల యందు నేను నొక్కరుండననుచు**
**నెవుడు ప్రతి హైందవుడు నిర్ణయించుకొనునొ యపుడే యస్పృశ్యతా భూతమావసరిల్లు**
**నపుడే శుచితామయ సమాజమవతరించును** అనే భావాలతో పద్యాలను రాశారు.

ఇలా అనేక మంది పద్యకవిత్వం ద్వారా కూడా దళిత సమస్యను వర్ణించే ప్రయత్నం చేశారు. కుసుమ ధర్మన్న, గుర్రం జాషువా, బోయి భీమన్నలను దళిత పద్యకవిత్రయంగా అభివర్ణించవచ్చు. దళితుల గురించి తొలిసారిగా "నిరుద్ధభారతం" కావ్యాన్ని రాసిన మంగిపూడి వేంకటశర్మ" అస్పృశ్యతను నిరసిస్తూ.......

**"మాలలని, పంచములటంచు, మాదిగలని**
**శ్వపచులని, చెప్పగారాని వారటంచు**
**మరియు చండాలురని తోడి మానవులను**
**దురలి వేయుట సాంఘిక ధర్మమగునె** అని సంఘాన్ని ప్రశ్నించారు.

మొత్తం మీద దళిత పద్య కవిత్వంలో మూడు ప్రధాన ధోరణులు కనిపిస్తున్నాయి. గాంధీ ప్రభావం, గాంధీ - అంబేద్కర్ ప్రభావం, హేతువాద భావాలు గల పురాణ విమర్శతో కూడిన మానవతా వాద ధోరణులుగా వాటిని చెప్పుకోవచ్చు.

సమాజంలోన కొన్ని వర్గాల వారి దుర్మార్గపు ఆచారాల పై గురజాడ పోరాటం చేశారు. 'ఒట్టి మాటలు కట్టి పెట్టి గట్టిమేల్ తల పెట్టమని చెప్పి తాను ఆచరించి చూపారు.తనను ఎంతో మంది ఎన్నో మాటలు అన్న అవమానాలు, ఈసడింపులు ఎదురైన వెనకడుగు వేయకుండా లక్ష్యసాధనలో ముందడుగు వేశారు. మంచి యన్నది మాలయైతే ఆ మాల నేనౌతానంటూ అంటరానితనాన్ని ఎండగట్టారు.కులవ్యవస్థను మత మౌఢ్యాన్ని నిరసించారు.

చెట్టపట్టాల్ పట్టుకుని
దేశస్థులంతా నడవ వలెనోయి
అన్నదమ్ముల వలెను జాతులు
మతములన్ని మెలగవలెనోయి
మతం వేరైతేను యేమోయి ?

జాతి, మత , కుల, లింగ వివక్ష బేధాలు లేకుండా అన్నదమ్ముల వలె ప్రజలందరు కలిసి వుండాలని, సనాతన సంస్కృతి, సాంప్రదాయాలు ఆచారాలను గురజాడ నిరసించారు. మనుషులందరు ఒక్కటే అనే విషయాన్ని చాటి చెపుతూ అందరు చేయి చేయి పట్టుకొని దేశాభివృద్ధికి పాటుపడాలని పేర్కొన్నాడు.

వేమన సాహిత్యచరిత్రలో ప్రత్యేకస్థానం కలదు. సమాజంలో జరిగే మూఢాచారాలను సంస్కృతి సాంప్రదాయాలను తన పద్యాలతో ప్రశ్నించాడు. వేమన పద్యాలు సామాన్య ప్రజలు చదివి అర్థం చేసుకోగల సరళమైన భాషలో ఉంటాయి. దోపిడి వ్యవస్థలను, మతమౌఢ్యాలను, కుల వ్యవస్థలను నిరసిస్తూ ఆట వెలది చంధస్సులో పద్యాలను ఈటెలుగా వాడి సమాజాభివృద్ధికి పాటు పడిన వైతాళుడు.

కులము లేని వాడు కలిమిచే వెలియును
కలిమి లేని వాని కులము అగును
కులము కన్న మిగులు ధనము ప్రధానము
విశ్వదాభిరామ వినురవేమా!

సమాజంలో దళితులు ఆర్థికంగా వెనుకబడి వుంటారు. కొందరు దళితులు ఆర్థికంగా స్థిరపడి వుంటే అగ్రవర్ణాల వారు ఆ ధనము వున్న వారితో స్నేహం చేస్తారు. వారి మధ్య కుల, మత వ్యత్యాసాలు కనపడవు. అధికంగా స్థిరత్వం లేకపోతే కుల,మత వ్యత్యాసాలు వస్తాయి. కావున ప్రతి ఒక్కరు ఆర్థికంగా స్థిరత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని వేమన పేర్కొన్నాడు.

**ముగింపు :**

ఈ విధమైన పద్య కవిత్వం ద్వార సాహితీవేత్తలు సమాజంలో అనేక రకాలుగా పీడించబడుతున్న ప్రజలనే కాక పీడించే వర్గం కూడా మానవతా దృక్పథంతో వాస్తవిక వాదంతో ఆలోచించే విధంగా ఈ దళిత పద్య కవిత్వం ఉండుట వలన ప్రతి పాఠకుడు తనను తాను పీడించబడుతున్న వర్గంగా భావించుకొనుచు ఈ పీడనలకు మూల హేతువైన కులనిర్మూలనకు నడుం కట్టి కులాంతర వివాహాలను అన్ని వర్గాలలోను పెంపొందే విధంగా చేస్తున్నారు. ఇలా నేటి సమాజంలోని అందరు ఆలోచించిన రోజున మనమంత ఒకే వసుదైక కుటుంబం అని అందరం ఒక్కటే అనే భావన తోటి నేటి ఆధునిక సమాజం విరాజిల్లుతుంది.